ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

అన్నవరం దేవేందర్ కవిత్వం – బువ్వకుండ కవిత సౌందర్యం

కాపర్తి స్వరాజ్యం

పరిశోధక విద్యార్థి,కాకతీయ విశ్వవిద్యాలయం, హనుమకొండ

Article Received: 05/09/2026

Article Accepted: 16/10/2026

Published Online: 17/10/2026

DOI:10.53414/Sahithyatharangini.2026.3.4.15

వ్యాస సంగ్రహం: కవిత్వం రాయడమంటే కలంతో అక్షరాలు పేర్చడం కాదు, ఊహాంతరాలలో దాగి ఉన్న భావాలకు అక్షరాలను పదాల కుప్పలుగా పోయడమే. సాహిత్య లోకంలో కవిత్వానికి ప్రత్యేక స్థానం ఉంది. కుందుర్తి వంటి వారు దీర్ఘ కవితల్ని రచించారు. ఒక వస్తువును తీసుకొని సుదీర్ఘమైన అనుభవాలను, భావాలను ఎంతవరకైనా చెప్పుకుంటూ పోవడమే దీర్ఘ కవిత. అన్నవరం దేవేందర్ మట్టితో చేసే కుండ పై దీర్ఘ కవితలు రచించి కుండ గొప్పతనం, మట్టి ప్రాధాన్యతను తెలిపాడు.ఎన్నో వస్తువులు ఉపయోగపడినప్పటికీ కుండకు మనిషికి విడదీయడానికి సంబంధం ఉంది. అలా కుండ గొప్పతనాన్ని అన్నవరం చూపించిన తీరును తెలియజేయడం వ్యాస సంగ్రహం.

కీలకపదాలు: కళాకృతులు, తొలి పనిముట్లు, , మానవ మూలాలు, అస్తమించని సూర్యమడుగు, అటిక, పట్ప, సారె, బువ్వ కుండ, వెలుగు రేఖ, ఇత్తనం మొలక.

ఉపోద్ఘాతం: మట్టిలో పుడతాము మట్టిలో కలిసిపోతాము మానవ జన్మ రహస్యం ఇది. '' మనిషి మూలం చూడగోరితే మట్టిబెడ్డను కలుసుకో''(తెలుగు సాహితీ మంజీర,ఆచార్య ఎన్.గోపి,తెలుగు అకాడమి,నవతెలంగాణ ప్రింటర్స్,2015,పుట:61) ప్రపంచపదులు గేయ కావ్యంలో సి.నా.రె చెప్పిన మాటలు మానవ పుట్టుకకు మూలం మట్టని తెలుస్తుంది. బ్రహ్మ మనుషులను సృష్టించినట్టు, కుమ్మరి మట్టితో వివిధ ఆకృతులను సృష్టిస్తాడు. కుండలు

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

చేయడం అందమైన కళ. సింధు నాగరికత కాలంలోనే మట్టి వస్తువుల వాడకం ఉండేది హరప్పా వంటి ప్రాంత తవ్వకాల్లో మట్టి పాత్రలు బయటపడడం విశేషం. ఈ మట్టి పాత్రలు ఎప్పుడు వచ్చాయి, ఎలా ప్రయాణం చేస్తున్నాయి, వాటి గొప్పతనమేంటనే అనేక విషయాలు చెప్పాడు. బువ్వ కొండ దీర్ఘ కవిత మాత్రమే కాదు మన సుదీర్ఘ ప్రయాణనికి సాక్షమైన చరిత్ర.

విశ్లేషణ: 'మట్టి' కవితా వస్తువును కొత్తగా తీర్చిదిద్ది మట్టి వస్తువులను, చేసే వ్యక్తిని బ్రహ్మతో పోల్చి, ప్రాంతీయ మాండలిక భాషలో, మానవ మూలాలు తెలిపే కవిత్వం రాశారు. నేటి సాహిత్య లోకంలో వీరిది ప్రత్యేక శైలనడానికి దీర్ఘకవిత బువ్వకుండ నిదర్శనం. రాతి యుగానికి ముందు వస్తు వినియోగం, ఆహారం దాచింది మట్టి పాత్రలోనే. పురాతత్వ తవ్వకాలలో మొదటిసారి లభించిన వస్తువు మట్టి పాత్ర .మట్టి పెంకులు, మూకుల్లు, కూజాలు మొదలైనవి బయటపడ్డాయి.అన్నవరం కవితలో మట్టి గురించి...

ఆహార తయారీకి ఆయువు
జీవన వికాసానికి తొలి పనిముట్టు
మానవ యానానికి అడుగు - బువ్వకుండా, 569

మానవ వికాసమంతా ప్రారంభమైన మట్టితోనే వండుకునే పాత్రను ముందుగా చేయడం జరిగింది. ఈ మట్టి ఎప్పటికీ అంతం కాదు, సూర్యుడున్నంతకాలం మనకు మట్టితో అనుబంధం ఉంటుంది. ఎప్పటికీ అస్తమించని సూర్యమడుగు.

మట్టితో కుండలు, వివిధ రకాల వస్తువులు చేయవచ్చు.పొయ్యి,నీళ్ల కూజా... పూర్వకాలంలో మట్టితో చేసినవే ఉండేవి. మట్టితో తయారయ్యే వస్తువులు తెలుపుతూ ...

అన్నం వండె బువ్వకుండా
అందరికీ ఆదిమ తల్లి
కూర అటికనే ఆదిశక్తి
మంచిల్ల పట్వ ధూప తీర్చే సర్వ - బువ్వ కుండ,569

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

మట్టి గిన్నెను అన్నం వండుకోవడానికి ఉపయోగించే ఆదిమ తల్లిగా పోల్చాడం కుండ ప్రాచీన నాగరికతకు ఆనవాలని గుర్తుచేయడం. కూర కోసం చిన్న (గిన్న)అటిక ఆదిశక్తనే చమత్కారం గమనిస్తే ఆదిశక్తి కోపానికి మాడిపోయినట్టు మంట తాపానికి కూరంతా మాడి పోతుందని చమత్కారం కనిపిస్తుంది. మట్టి పట్వ, చిన్నకుండలో నీటిని తాగితే మట్టిలోని ఔషధాలు నీటిలో చేరి ఆరోగ్యాన్ని, చల్లదనాన్ని ఇస్తాయి.

మట్టిని సాన మీద పెట్టి తింపితే కుండను చేసే కుమ్మరి కష్టాన్ని...

సారె మీద కుంభాకృతిగా చేయడం
నాగరికతకే తొలి ఇత్తనం
తొలి వంటకు అంకురార్పణం

మంచి ఎర్ర మట్టిని తెచ్చి, కాళ్ళకింద వేసి ఇష్టం వచ్చినట్టు కాకుండా మెత్తగయ్యేలా తొక్కి, సారె పై పెట్టి కుండను చేస్తాడు. తవ్వకాల్లో మొదటగా బయటపడిన, ఉపయోగించిన మట్టిపాత్ర ఆధునికతకు నాగరికతకు తొలిమెట్టు.

సింధు, మెసపటోనియా తవ్వకాలలో మట్టి వస్తువులు బయటపడ్డాయని చెప్పుకున్నాం . ఆనాటి కాలంలోని మట్టి కట్టడాలు, కళలను చెప్తూ...

మట్టి పాత్రలు మట్టి బొమ్మల కట్టడాలు
అందమైన ఆకృతల కళలు... -బువ్వ కుండ,571

3000 సంవత్సరాల క్రితం వివిధ రకాల మట్టి వస్తువులు బయటపడ్డాయి. పూల కుండి, చిన్నకుండలు... కళాకృతులు చారిత్రక ప్రాచీనత తెలుపుతాయి. ఉన్నది కొత్తగా చేయడం విజ్ఞానం లేనిది కొత్తగా చూపించడం శాస్త్ర విజ్ఞానమైతే మట్టి నుండి కుండ చేసే ఆ కుమ్మరి గొప్ప శాస్త్రవేత్త అంటాడు కవి.

పచ్చి కుండలు వాముల కాల్చి
బువ్వ కుండను పుట్టించిన
ఆ శాస్త్రజ్ఞుడే కుమ్మరి బ్రహ్మ -బువ్వ కుండ,571

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

మట్టితో బొమ్మలు చేసిన బ్రహ్మకు మట్టితో కుండలు చేసిన కుమ్మరి కి ఉపమానాన్ని చెప్పి కుమ్మరిని కొత్తగా చూపించాడు. బ్రహ్మ లేకుండా సృష్టి లేదు కుమ్మరి లేకుండా కుండ లేదు ఉండ లేకుండా మనిషి ఆఖరి మజిలీ సాగదు.

సాహిత్య పరంగా వస్తువు, పద్యం, పాట, కథ ....శిల్పం అవసరం. ''మట్టి ముద్దకు మానవుని మేధస్సుకు మధ్య జరిగిన పరిణామమే శిల్పం.". "(తెలుగు సాహితీ దుందుభి,ఆచార్య సూర్య ధనుంజయ్,తెలుగు అకాడమీ,2019,పుట:14). కుండ తయారు కావడానికి కుమ్మరి మేధస్సులో పుట్టిన ఆలోచన కారణం.

కుండఅలా గాల్లోంచి ...
చీకటి తమ స్సులోంచి
మొలచిన వెలుగు రేఖ - బువ్వ కుండ,573

ఆకారం లేని మట్టి ముద్దకు మెదడులో స్థానం కల్పించి ఆలోచన రూపంతో కొత్త నిర్మాణాన్ని కల్పిస్తాడు. చీకటి నుండి వెలుగిచ్చిన ఆలోచన రూపం కుండ. మట్టికి రూపం లేనట్టే కుమ్మరి మెదడులో ఏ ఆలోచన లేదు. నీరు పోసి కాలుతో తొక్కుతున్నపుడు పుట్టిన ఆలోచనలకి పదును పెడితే పుట్టేది కుండ.

ఆదిమానవుడు నిప్పును కనిపెట్టాక రాతి పనిముట్లు, లోహము,.. పరికరాల ఉపయోగం, పంటను సాగుచేయడం చేశాడు. భూమి, నీరు, నిప్పు నాగరికత మూలాలు.

మన్నులోనే ఇత్తనం మొలక
మన్ను నుంచే ధాన్యపు పంట
మట్టి కుండల్లోనే బువ్వ కూర
రెండింటికి నీళ్లూ నిప్పే మూలాధారం
ఈ మూడు నాగరికతకు మూలకాలు -బువ్వకుండ,575

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

మట్టి నుండి ధాన్యం పండించి, మట్టి కుండలో వండుకుని తింటున్నాం అలాగే ఈ సృష్టి రహస్యం ఉంది. కుండను నాగరికతకు మూలకం ,మట్టితో కుండలు చేసి నిప్పులో కాల్చడం కుమ్మరి చేతి కళ.

నాగరికత ప్రభావం కులవృత్తులను కూల్చివేసింది. లోహం వాడకంతోమట్టి పాత్రల ఆదరణ తగ్గి, కుమ్మరి వృత్తికి పని లేక వలసలు పోవడం...

మట్టి కుండ నుంచి లోహ పాత్రలు
ప్రెజర్ కుక్కర్ల నుంచి ఇండక్షన్ స్టౌ ల దాకా....
కులవృత్తి కూలిపోవటం ఒక విషాదం -బువ్వకుండ,577

లోహం వాడకం వల్ల పనులు తొందరగా అయుపోతున్నాయు కాని ఆరోగ్యం పాడవుతుంది. కుల వృత్తుల వారి పొట్టను కొట్టిన వాళ్లమవుతున్నాం. కుం కుండను తయారు చేయడం మామూలు కాదు.మట్టిలో పూలు పూయించి, పండ్లగా మార్చి, రుచిని అందిచాలి.విశ్వకర్మ సృష్టిని నిర్మించినట్టు, కుమ్మరి కుండ చేస్తాడు

కొత్త మట్టి పువ్వులను పూయించుడు...
మన్ను మహత్యం మందికి చూపించు డు
అదొక సుతారమైన చేతి వేళ్ల పనితనం
అదొక సున్నితమైన సృష్టికార్యం
అతని చేతులకు చెయ్యెత్తి నమస్కారం -బువ్వకుండ,583.

కుమ్మరి మట్టిలో నీళ్లను పోసి కుండలు చేస్తాడు. ఈనాడు మట్టి పాత్రల్లో వండిన ఆహారం ఆరోగ్యానికి మంచిదని వైద్యులు చెప్తున్నారు. ఆకారం లేని మట్టికి అనేక రూపాలను కల్పించి అవసరాలు తీరుస్తున్న ఆ రెండు చేతులకి చెయ్యెత్తి నమస్కారం చేయాలంటాడు.

పుట్టుక, పెండ్లి,పండుగ ఇలా ప్రతి పనిలో కుండా ఉండాల్సిందే...

గరికబుడ్డి అయిరేండ్లు కురాడి కుండలు
లగ్గం నాగేల్లి ఇండ్లల్ల దీవెనార్తుల ఆనవాళ్లు

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

మట్టి కుండలో వండిన బోనాన్ని అలంకరించి చేసే దీపారాధనకు, దీపావళి దీపాంతలు మట్టివే. బొడ్డు కోసి మాయిని ముంతలో వేయడం, చని పోయాక మట్టిలోనే పూడ్చటం. ముంతతో మొదలైన ప్రయాణం కుండతో ముగుస్తుంది . ''మన్నులోకి మన్ను ద్వారానే మనుజుడి మాయా పయనం '' మానవ జీవన రహస్యాన్ని మధురంగా చెప్పాడు.

మొదటి క్యాలెండర్ మట్టిది కావడాన్ని బట్టి మట్టి చరిత్ర పాతదని చెప్పవచ్చు. హరప్పా, మొహంజోదారో తవ్వకాలలోని కుమ్మరి పెంకులు...

చరిత్రకు ఎక్కడైనా పరీక్షలే పరమావధి
నానాలు శాసనాలు మట్టి ఆకృతులే ఆధారాలు ...
ప్రాచీన చరిత్రలోనూ తొలి పని మట్టి పనే -బువ్వ కుండ,601

శాసనాలు నాణాలు మట్టి నుండి పుట్టాయని చెప్పడం మన చారిత్రక ఆధారాలను ఈ కవితలో చూపించాడు కవి.

మట్టి మహిమ స్థానంలో స్టెయిన్ లెస్ స్టీల్...
అయినా మన్ను పరిమళం మిగిలే ఉంది -బువ్వకుండ,601

నాగరికత ప్రభావంతో కుమ్మరి వృత్తి కుంటుపడింది.మళ్లీ కొత్త రూపాన్ని పొంది కుండ తన అస్తిత్వాన్ని కోల్పోకుండా మట్టి పరిమళాలను నింపుకుంది.

మట్టి నుంచే ప్రపంచానికి పట్టెడు ధాన్యం...
మట్టి కుండ తో మొదలైన మనిషి జీవితం
మట్టికుండతోనే అగ్గిల మాయం -బువ్వ కుండ,602

వరి పండడానికి, చెట్టు బ్రతకడానికి మట్టి ఉండాలి. ఆకలి, అవసరం తీరడానికి మట్టి మొదటి మూలాధారం. బోనం కుండ కవితలో చరణ్ దాస్ కుండ గొప్పతనం చెప్పాడు. పూర్వం అప్పాలు మట్టి మూకుట్ల కాల్చేవారు. ఇలా కుండ ఉపయోగం చెప్పాడు.

ISSN:3048-5908 Impact Factor: 6.673 (SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Issue-4, (Oct/Nov&Dec-2026)

ముగింపు: కుమ్మరి గొప్పతనం, కుండ అవసరాన్ని బువ్వకుండ దీర్ఘ కవితలో చెప్పిన తీరు కొత్తగా ఉంది. నాగరికత అభివృద్ధి చెందుతున్న కాలంలో కుండ సజీవంగానే ఉందంటూ నేటి వరకు మన చరిత్ర ఆనవాలను వెలికి తీసిన మట్టి వస్తువుల గురించి చెప్పాడు. మట్టిని సారె పై పెట్టి కర్రతో తిప్పుతూ కుండను చేసి ఎండలో పెట్టి ఆరాక, పొరపాట్లుంటే కుమ్మరి పద్మాసనంలో కూర్చొని బల్ల పరుపు రాయితో చుట్టూ సుతిమెత్తగా కొడుతూ పగిలిపోకుండా అందంగా చేస్తాడు . రాత్రంతా వాములో కాల్చి, తెల్లారి తీసి శుభ్రం చేస్తాడు. బువ్వ కుండ కవితలో అన్నవరం దేవేందర్ కుమ్మరి వృత్తిని కుమ్మరి శ్రమను బ్రహ్మతో పోల్చి చెప్పిన తీరు నేటి యువతకు మట్టి విలువను తెలిపినట్టుగా ఉంటుంది.

ఉపయుక్త గ్రంథసూచి

తాక్సాండే, చరణ్ దాస్. *ఆకాశవాణి*. ఆదిలాబాద్.

సూర్య ధనుంజయ్, ఆచార్య. *తెలుగు సాహితీ దుందుభి*. తెలుగు అకాడమీ, 2019.

దేవేందర్, అన్నవరం. *అన్నవరం దేవేందర్ కవిత్వం–1*. నవోదయ బుక్ హౌస్, 2022.

దేవేందర్, అన్నవరం. *అన్నవరం దేవేందర్ కవిత్వం–2*. నవోదయ బుక్ హౌస్, 2022.

గోపి, ఎన్., ఆచార్య. *తెలుగు సాహితీ మంజీరా*. తెలుగు అకాడమీ, శ్రీ కనకదుర్గ ప్రింటర్స్, 2015.

.